బీబీఏ ప్రాక్టికల్స్ పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 9: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీబీఏ ప్రాక్టికల్స్ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఓ ప్రకటనలో తెలిపారు. బీబీఏ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 16 నుంచి ప్రారంభిస్తున్నప్పటికీ, పరీక్షలను నిర్వహించే తేదీలలో మార్పులు చేసినట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, మే 9: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలతో పాటు పీజీడీసీయూఎల్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac. in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

'వేసవి సెలవులు ప్రకటించాలి'

ఉస్మానియా యూనివర్సిటీ, మే 9: ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేసవి సెలవులు ప్రకటించాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, చీఫ్ వార్డెన్ డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్‌లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు టి. మహేందర్ మాట్లాడుతూ ఓయూలో హాస్టళ్లు, మెస్‌లలో దాదాపు 382 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సీతారాం, శ్రీధర్‌రావు, శ్రీను, నాగరాజు, నరేశ్, శివ, మహేందర్, మోహన్, మక్సూద్ పాల్గొన్నారు.

మీ ఇంటిబిడ్డను ఆదరించండి

ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ● అడుగడుగునా జన నీరాజనం

కంటోన్మెంట్, మే 9: కంటోన్మెంట్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతున్నది. ప్రత్యర్థులకు అందనంత దూరంగా, పక్కా వ్యూహాలతో ప్రచారాన్ని హోరెత్తిస్తుంది. పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో వార్డుల్లో ఆయా బోర్డు మాజీ సభ్యులు, సీనియర్ నేతలు ఆయా బస్తీలు, కాలనీల్లో ప్రచారం వేగవంతం చేశారు. ఈ క్రమంలో గురువారం ఒకటో వార్డు పరిధిలోని నేతాజీనగర్, న్యూ బోయిన్‌పల్లి, కడక్‌పురా ప్రాంతాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఇంటింటి ప్రచారం చేపట్టారు.కంటోన్మెంట్ అభివృద్ధికి దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు. గతంలో ఏ సర్కారు చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కంటోన్మెంట్‌కు అన్ని పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే అన్ని రంగాల్లో నియోజకవర్గం దూసుకెళ్తుందని సూచించారు.

కడక్‌పురాలో స్థానికులను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల

● కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి..ఓటేయండి

న్యూ బోయిన్‌పల్లిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా కరపత్రం అందజేసి ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత,జక్కుల మహేశ్వర్‌రెడ్డిలు

● అండగా ఉంటాం..

నేతాజీనగర్‌లో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలు

● చెల్లి..నీ ఓటు బీఆర్ఎస్‌కే..

నేతాజీనగర్‌లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

న్యూ బోయిన్‌పల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు మద్దతుగా భారీ జన సందోహం మధ్య ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

అభిమానం: సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ బొమ్మను గీసి బహూకరిస్తున్న అభిమానులు

మహిళలతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

వృద్ధురాలికి కరపత్రం అందజేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

సాయన్న చేసిన అభివృద్ధిని చూసి..

నివేదితను గెలిపించండి

జనగర్జన సభలో ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి

కంటోన్మెంట్‌లోని లోతుకుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత తదితరులు

బొల్లారం,మే 9:బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు.గురువారం కంటోన్మెంట్‌లోని లోతుకుంటలో జన గర్జన సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి,రావుల శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌కు దివంగత నేత సాయన్న చేసిన సేవ మరువలేనిదని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా సాయన్న కుమార్తె నివేదితను, పార్లమెంట్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు శ్యామ్ కుమార్,లోక్‌నాథ్,భాగ్యశ్రీ,సీనియర్ నాయకులు కేబీ శంకర్‌రావు,రాజిరెడ్డి, యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజయం మనదే..! సనత్‌నగర్ డివిజన్ అల్లాబ్దీన్ కోఠిలో గురువారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో తలసాని మాట్లాడుతూ.. అందుబాటులో ఉండే పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. – అమీర్‌పేట్

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్‌కు మద్దతుగా గురువారం ఐదో వార్డులోని సంజీవయ్యనగర్ వీకర్ సెక్షన్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు పెద్దాల నర్సింహ తదితరులు– మారేడ్‌పల్లి

సమస్యల పరిష్కారానికి పజ్జన్న కృషి

● కాంగ్రెస్,బీజేపీలకు ఓటేసి మరోసారి మోసపోవద్దు: పద్మారావుగౌడ్

● ఆలోచించి ఓటు వేయండి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, మే 9: కాంగ్రెస్,బీజేపీలకు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌లు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరారు. గురువారం సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో కలిసి సనత్‌నగర్ నియోజకవర్గంలోని బేగంపేట్ డివిజన్ పాటిగడ్డ, ఎంబీటీనగర్, వికార్‌నగర్, వడ్డెరబస్తీ, తబేలా ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇండ్లపై నుంచి పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో భారీ మాలను ఎంపీ అభ్యర్థికి అలంకరించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు మాట్లాడుతూ..ఎవరికి ఓటు వేస్తే మేలు జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఒకసారి ఎంపీగా గెలిచిన కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ఉండి కూడా నియోజకవర్గ ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ హామీలను అమలు చేయకుండా ప్రజలను నమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే పద్మారావుగౌడ్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి మేడే రాజీవ్‌సాగర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, శేఖర్‌ముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, మహ్మద్ అఖిల్‌అమ్మద్, ఆరీఫ్,అక్బర్, అజ్మత్, శ్యాంసుందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రామ్‌లక్ష్మణ్‌ల సేవలందిస్తాం..

బేగంపేట్ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న పద్మారావుగౌడ్,తలసాని

అక్కా ..కారు గుర్తును మరువొద్దు

గజమాలతో ఎంపీ అభ్యర్థి పజ్జన్నకు స్వాగతం పలుకుతున్న అభిమానులు

పజ్జన్న ప్రచారానికి తరలివచ్చిన మహిళలు

అన్నా..మీరు గెలవాలి అంటూ పద్మారావుగౌడ్‌కు దట్టి కడుతున్న ముస్లిం మహిళ

బండమైసమ్మ బస్తీలో..

బన్సీలాల్‌పేట్‌లో ఇంటింటా ప్రచారం

లాలాగూడలో కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ప్రచారం

● మహనీయులకు నివాళి

ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అభ్యర్థి పద్మారావుగౌడ్

రైల్వేను పరిరక్షించి కార్మికుల హక్కులను కాపాడుతా

అడ్డగుట్ట, మే 9 : రైల్వే సిబ్బంది ప్రయోజనాలను పరిరక్షించేలా తమ వంతు కృషి చేస్తామని, రైల్వే కార్మికుల గళాన్ని పార్లమెంటులో వినిపిస్తానని సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. గురువారం లాలాగూడలోని రైల్వే వర్క్‌షాపు వద్ద కార్మిక సంఘాల నేతలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.బీఆర్ఎస్‌కు మద్దతు పలకాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత, కార్మిక సంఘాల నేతలతో కలిసి ఈ సందర్భంగా ఆయన రైల్వే కార్మికులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పద్మారావు మాట్లాడుతూ... రైల్వేలో ప్రైవేటీకరణ వల్ల కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆయన విమర్శించారు. పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్‌కు తాము మద్దతు తెలుపుతున్నామని ఆయన తెలిపారు.

పద్మారావు గౌడ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైల్వే కార్మిక సంఘాల నేతలు

కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుంది

మారేడ్‌పల్లి, మే 9: మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ అన్నారు. గురువారం మహేంద్రా హిల్స్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి డాక్టర్ వంశా తిలక్, రాజస్థాన్ ఎమ్మెల్యే శంకర్ సింగ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. దేశ ప్రధాని మోదీ హయాంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోతున్నారనే భయంలో సీఎం రేవంత్‌రెడ్డి రెండు సార్లు కంటోన్మెంట్‌లో రోడ్ షోలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీఎన్. శ్రీనివాస్, ప్రభు, శ్రీకాంత్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ, పాల్గొన్న బీజేపీ అభ్యర్థి వంశా తిలక్ తదితరులు

కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ అడ్డగుట్ట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మందా సురేష్ ఆధ్వర్యంలో నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. – అడ్డగుట్ట

యువతి అదృశ్యం

ఉస్మానియా యూనివర్సిటీ, మే 9: ఒడిస్సా రాష్ట్రం నుంచి ఉపాధి నిమిత్తం వచ్చిన యువకుడి భార్య అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సాకు చెందిన జగన్నాథ్ నాయక్ సెంట్రింగ్ కార్మికుడు. అతడికి సంవత్సరం క్రితం సుష్మితగౌడ్ (19)తో వివాహమైంది. వారు ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చి లాలాపేటలోని లక్ష్మీనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 6న ఉదయం జగన్నాథ్ నాయక్ పనికోసం వెళ్లే సమయంలో సెల్‌ఫోన్‌ను తనకి ఇచ్చి వెళ్లాలని సుష్మితగౌడ్ అడగడంతో ఫోన్‌ను ఇంట్లోనే వదిలేసి వెళ్లిపోయాడు. ఉదయం పది గంటల సమయంలో సుష్మితగౌడ్‌కు జగన్నాథ్ ఫోన్ చేయగా స్పందన లేదు. దాంతో ఇరుగు పొరుగు వారికి ఫోన్ చేసి ప్రయత్నించగా, సుష్మితగౌడ్ ఇంట్లో లేదని చెప్పారు. వెంటనే ఇంటికి తిరిగివచ్చి చూడగా, ఫోన్ ఇంట్లో ఉండి, సుష్మిత కనిపించలేదు. ఆమె కోసం అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.